క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన

గుండాల: మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ ఇమ్మానుయేల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు కూలీలు పనులు చేసి, వేతనాలు పొందాలని సూచించారు. కూలీలకు వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య ఉన్నారు.

పెండింగ్ బిల్లులు ఇవ్వాలి



వినతి పత్రం ఇస్తున్న మాజీ సర్పంచ్‌లు

మోత్కూరు: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని మండల సర్పంచ్‌ల ఫోరం కోరింది. ఈ మేరకు సోమవారం మోత్కూరులో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డికి ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్‌లు రాంపాక నాగయ్య, పేలపూడి మధు, దండబోయిన మల్లేషం, వర్రె కవితశ్రీనివాస్, ఉప్పల లక్ష్మియాదయ్య తదితరులు ఉన్నారు.

రాజాపేట: గ్రామ పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచ్‌లు గుంటి మధుసూదన్‌రెడ్డి, నాగిర్తి గోపాల్‌రెడ్డి కోరారు. సోమవారం వారు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచులు పెరుమాండ్ల కిషన్, బూర్గు భాగ్యమ్మ నర్సింరెడ్డి, మాడోతు లక్ష్మి రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న గడ్డమీది మాధవులుగౌడ్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి యాదాద్రి వర్తక సంఘం అధ్యక్షుడు గడ్డమీది మాధవులు గౌడ్ సోమవారం రూ.21,116 నగదు విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకారం అందించిన గడ్డమీది మాధవులుగౌడ్‌కు కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

పెంచిన పింఛన్ అందించాలి

భువనగిరి రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు పెంచిన పింఛన్‌ను వచ్చే నెల నుంచి అందించాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సుర్పంగ ప్రకాష్ డిమాండ్ చేశారు. మండలంలోని రెడ్డినాయక్‌తండాలో ఆ వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో వేదిక జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి, ఇస్లావత్ లింగా నాయక్, కె.అనసూయ, కె.లింగా నాయక్, శివయ్య, లింగం, హీరాలాల్, జయమ్మ, ఈరమ్మ, రావ్‌జీ పాల్గొన్నారు.

వైభవంగా చక్రతీర్థం



చక్రతీర్థంలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

భువనగిరి రూరల్: మండలంలోని రాయగిరి గ్రామంలో శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి చక్రతీర్థ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సౌమిత్రి వెంకటాచార్యులు, సౌమిత్రి రామాచార్యుల చేతులమీదుగా వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించగా మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ పాల్త్య హనుమంతునాయక్, దాసరి శ్రీనివాస్, ఈదులకంటి కరుణాకర్, కళ్లెం బాల్‌నర్సింహ, మేకల బాల్‌నర్సింహ, ఆకుల నర్సింహరావు, భువనగిరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం



ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట నుంచి బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ కాళం ప్రభాకర్‌రెడ్డిని సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రభాకర్‌రెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ప్రభాకర్‌రెడ్డి వికారాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లగా, నూతన ఎంపీడీఓగా కె. నవీన్ కుమార్ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఓ నారాయణ, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, మొగిలిపాక తిరుమల రమేష్, తెల్జీరీ శ్రీశైలం, బీమగాని రాములు, ఎంపీటీసీ అరుణ పాల్గొన్నారు.

తగ్గిన బస్సులు.. తప్పని ఇక్కట్లు!

- నారాయణపురం మండలానికి సరిపడా నడవని బస్సులు
- మెట్రో సర్వీసులనూ రద్దు చేసిన ఆర్టీసీ
- భువనగిరి, యాదాద్రికి వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలే దిక్కు
- ఉచిత బస్సు సౌకర్యంతో పెరిగిన ప్రయాణికులు



జనగాం గ్రామంలో బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు



గట్టుప్పల్–చౌటుప్పల్ బస్సులో ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తున్న విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. కానీ, సంస్థాన్ నారాయణపురం మండలానికి సరిపడా బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఉచిత బస్సు సౌకర్యంతో ప్రయాణికుల సంఖ్య పెరగడానికితోడు చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్, వ్యక్తిగత వాహనాలపైనే ప్రయాణం సాగించాల్సి వస్తోందని మండల వాసులు అంటున్నారు.

జిల్లా కేంద్రానికి వెళ్లేదెట్టా..

మండలం నుంచి జిల్లా కేంద్రమైన భువనగిరి, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాద్రాదికి వెళ్లడానికి మండలం నుంచి నేరుగా బస్సు సౌకర్యం లేదు. గతంలో దేవరకొండ డిపో నుంచి మర్రిగూడ, జనగాం, సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల, చిన్న కొండూరు గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం ఉండేది. ఆ బస్సులను రద్దు చేశారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో బస్సును పునరుద్ధరించినప్పటికీ తర్వాత మళ్లీ రద్దు చేశారు. దీంతో ప్రస్తుతం జిల్లా కేంద్రం, యాద్రాదికి వెళ్లాలంటే చౌటుప్పలకు వెళ్లి అక్కడి నుంచి చిట్యాలకు వెళ్లాలి. అ తర్వాత అక్కడ నుంచి భువనగిరి, యాద్రాది చేరుకోవాల్సి వస్తోంది. దీంతో అదనంగా 35 కిలోమీటర్లు దూరం ప్రయాణించాల్సి రావడంతో సమయం వృథా కావడంతోపాటు అధిక చార్జీలు అవుతున్నాయని ప్రయాణికులు పేర్కొంటున్నారు. అయితే మండలంలోని శేరిగూడేం, చిమిర్యాల గ్రామా పంచాయతీలతో పాటు, పుర్లకుంట, బట్టోనిబావితో పాటు పలు గిరిజన తండాలకు అసలు బస్సు సౌకర్యమే లేకపోవడంతో ఆయా గ్రామ ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే నానా ఇక్కట్లు పడుతున్నారు.

మెట్రో బస్సుల రద్దుతో..

మహలక్ష్మి పథకం ప్రవేశ పెట్టకముందు హైదరాబాద్ నుంచి సంస్థాన్ నారాయణపురం, పుట్టపాక, జనగాం, లచ్చమ్మగూడెం గ్రామాల వరకు హయత్‌నగర్ డిపోకు చెందిన మెట్రో బస్సులు నడిపించారు. మెట్రో బస్సులు ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేంది. ఇటీవల మెట్రో బస్సులు రద్దు చేయడంతో ప్రయాణికులు ఇక్కట్లు తప్పడం లేదు. దీనికితోడు చౌటుప్పల్ నుంచి సంస్థాన్ నారాయణపురం, పుట్టపాక మీదుగా మునుగోడు, నల్లగొండ వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రతి 30నిమిషాల ఒక బస్సు నడిపించే వారు. మధ్యాహ్నం వేళలో ప్రతి గంటకు బస్సు నడిపించే వారు. చౌటుప్పల్ నుంచి సంస్థాన్ నారాయణపురం, జనగాం, గట్టుప్పల్, చండూరు, నల్లగొండ వరకు ప్రతి గంటకు బస్సు సౌకర్యం ఉండేది. ప్రస్తుతం గంటన్నర నుంచి 2గంటలకు ఒక బస్సును నడిపిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. తమ అవసరాలకు అనుగుణంగా బస్సుల సౌకర్యం కల్పించాలని మండలానికి చెందిన ప్రయాణికులు కోరుతున్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి



గతంలో గ్రామానికి అర గంటకు ఒక బస్సు సౌకర్యం ఉండేది. ప్రస్తుతం గంట వరకు బస్సు రావడం లేదు. జిల్లా కేంద్రానికి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేదు. ప్రజలకు అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి. – దోటి దశరథ, పుట్టపాక

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



నాగినేనిపల్లిలోని దుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు

బొమ్మలరామారం: గ్రామీణ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో దుర్గమ్మ పండుగ, మర్యాల గ్రామంలో భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఉత్సవాలకు సోమవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోకు మధుసూదన్‌రెడ్డి, శ్రీరాములు నాయక్, రామిడి జంగారెడ్డి, చీర సత్యనారాయణ, దేశెట్టి చంద్రశేఖర్, రామిడి శ్రావణ్ ప్రసాద్‌రెడ్డి, మోటె గట్టయ్య, యావపూర్ రాజు నాయక్, యాదగిరి, శానూర్, కృష్ణ, శ్రీకాంత్, ఖాజా, నర్సింహ పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

గ్రామ దేవతల పండుగలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని మర్యాలలో కేతమ్మ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఉత్సవాలు, నాగినేనిపల్లిలో దుర్గమ్మ పండుగలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, నాయకులు కొండోజు ఆంజనేయులు, చీర్ల రాజేశ్వర్, మన్నె శ్రీధర్, పోశంరెడ్డి, రామకృష్ణ, రెడ్యానాయక్, వెంకటేష్, కట్టా సాయిరెడ్డి పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తాం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట : సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం రామన్నపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సాగునీటి కాలువల నిర్మాణంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడారు. పిల్లాయిపల్లి కాలువ ఆధునీకరణకు రూ.189కోట్లు, ధర్మారెడ్డిపల్లికి రూ.135కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరు కాగానే త్వరగా పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో డీఈలు కె.కృష్ణారెడ్డి, సునీత, శ్రీనివాస్, విఠలేశ్వర్, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్, ఏఈలు సదానందం, రాధ ఎంపీటీసీలు ఎండీ రెహాన్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, మందడి ప్రభాకర్‌రెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, బత్తుల కృష్ణగౌడ్, గుత్తా నర్సింహారెడ్డి, కొండ బుచ్చిబాబు, గంపల రామచంద్రారెడ్డి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, గోగు హరిప్రసాద్, బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

గ్రామాల సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. సోమవారం మండలంలోని ఉత్తటూరు గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నార్మాక్స్ తాజా మాజీడైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన దాత మందడి ప్రభాకర్‌రెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.యాకుబ్, ప్రత్యేకాధికారి హెహనాజ్, పీఆర్ఏఈ బి.గాలయ్య, మాజీసర్పంచ్‌లు జెట్టి బాలమల్లయ్య, మంచిరాజు శరత్‌చందర్, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, బత్తుల క్రిష్ణగౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖఅధ్యక్షుడు పోతుల మత్స్యగిరి, పానుగోటి వెంకటేశ్వర్‌రావు, కోళ్ల రామక్రిష్ణ, ఏనుగు లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఐ సేవలు ప్రశంసనీయం



సీఐలను సన్మానిస్తున్న గీత కార్మికులు

మోత్కూరు: గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ చేసిన కృషి ప్రశంసనీయమని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బలగం జయరాములు అన్నారు. సోమవారం మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న చంద్రశేఖర్‌ను కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం కొత్త, పాత సీఐలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన ఎక్సైజ్ సీఐ రవిచంద్రారెడ్డి, సంఘం నాయకులు బుర్ర యాదయ్య, గుండగోని రామచంద్రు, సూదగాని రామచంద్రయ్య, బత్తిని భిక్షం, పల్సం స్వామి, పంజాల నర్సయ్య, నాతి రాజు, బొడిగె వెంకన్న, రంగ స్వామి, నాతి బాలరాజు, మద్దెల బాలనర్సయ్య బీసు నర్సింహ పాల్గొన్నారు.

327 యూనియన్‌లో చేరిక

యాదగిరిగుట్ట: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న వివిధ యూనియన్‌లకు చెందిన 100 మంది ఉద్యోగులు సోమవారం ఐఎన్‌టీయూసీ అనుబంధ సంస్థ అయిన 327 యూనియన్‌లో ఆ యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీడీసీఎల్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, జి.రమేష్, ఐలయ్య, కె.శ్రీనివాస్, బలరాజు, ఐలేష్, రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్: వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు అన్నిరకాల చర్యలు చేపట్టాలని చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు వివిధ అంశాలపై చర్చించారు. ఎంపీటీసీలు చెన్నబోయిన వెంకటేశం, సుర్గు రాజమ్మ, బోయ ఇందిర, మందుల శ్రీశైలం, జెల్ల ఈశ్వరమ్మ, దోసపాటి జ్యోతి, చిట్టంపల్లి శ్రీనివాస్, బద్దం కొండల్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి తదితరులు వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ఏ గ్రామంలో కూడా వేసవి నీటి సమస్య రాకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్‌కుమార్, వైస్‌ఎంపీపీ ఉప్పు భద్రయ్య, అధికారులు అలివేలు, నాగరాజు, కాటంరాజు, సతీష్, రాజేష్‌కుమార్, లింగయ్య, బాలాజీనాయక్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులకు సద్వినియోగం చేసుకోవాలి ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లు కల్పించాలి

భువనగిరి టౌన్: అంగన్‌వాడీ హెల్పర్లకు పాత పద్ధతి ద్వారా ప్రమోషన్లు కల్పించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రామాకుమారి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా రాష్ట్రాల్లో ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కళ్యాణి, సుజాత, బలమణి తదితరులు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం పరిధిలో గల పాల్వాయిగూడెంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం నిర్వహించారు, కార్యక్రమంలో శ్యామ్‌గౌడ్, బాలకృష్ణగౌడ్, పాల్వాయి జనార్ధన్‌రెడ్డి, మీనారెడ్డి, మహేందర్‌రెడ్డి, నివాస్‌రెడ్డి, బాల్‌రాజు పాల్గొన్నారు.

కనుల పండువగా రథోత్సవం



స్వామివారిని రథంపై ఊరేగిస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి: మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మహామ్మాయి దేవి, పరమేశ్వరుల దేవాలయ బ్రహ్మోత్సవాలు సోమవారం రథోత్సవంతో ముగిశాయి. కాగా ఉదయం దిష్టికుంభం నిర్వహించిన అనంతరం పూలతో అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి డప్పు వాయిద్యాలతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు ప్రసాద పంపిణీ, అన్నదానం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి చక్రవరి సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చేపూరు రాంమోహనచారి, నందిగామ కృష్ణమాచారి, రాఘవేంద్రచారి, ఎర్రోజు స్వామి, దేవరకొండ ఆనంద్‌చారి, చేపూరి వీరాచారి, ఎర్రోజు ప్రభాకరచారి, శ్రీనివాసచారి, గుంటోజు యాదగిరిచారి, బ్రహ్మాచారి, మహేశ్, రవి, దేవాలయ అర్చకులు మహంకాళి శ్రీనివాస్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కోసం ఉద్యమించాలి

యాదగిరిగుట్ట: నేటి యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమించాలని ఏఐవైఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కళ్లెం కృష్ణ పిలుపునిచ్చారు. దేశ పాలకుల విధానాలు–నేటి యువత కర్తవ్యం అనే అంశంపై ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 28న వరంగల్‌లో జరిగే యువజన రాష్ట్ర సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్లను యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, నాయకులు గోపగాని రాజు, పేరబోయిన బంగారు, ఏఐవైఎఫ్ నాయకులు కంబాల వెంకటేష్ తదితరులున్నారు.

ఆత్మకూరు(ఎం): ఈనెల 28న వరంగల్‌లో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల సహాక కార్యదర్శి మారుపాక వెంకటేష్, నాయకులు కూరెల్ల మత్స్యగిరి, సలగంజి వీరస్వామి, మారుపాక అంజయ్య, మారుపాక మల్లేశం, సోమనబోయిన నరసింహ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న మోదీ సర్కార్



ఆలేరులో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఆలేరు రూరల్ : దేశానికి అన్నంపెట్టే రైతులను కేంద్రం పట్టించుకోకుండా మోసం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య ఆరోపించారు. కేంద్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఆయా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేటు వద్ద డబ్ల్యూటీఓ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీఓ) ఆంక్షల మేరకే కేంద్రంలో మోదీ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందన్నారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతులపై కాల్పులు జరిపి చంపిస్తోందన్నారు. బడా కార్పొరేట్ సంస్థలకు దేశ వ్యవసాయ రంగాన్ని మోదీ తాకట్టు పెట్టారని ఆరోపించారు. దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలను కేంద్రం విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేజాడి కుమార్, బర్మ బాబు, గడ్డం మంకయ్య, కొమరయ్య, నర్సింహారెడ్డి, రామచంద్రు, ఇక్కిరి కుమార్, గోపాల్‌రెడ్డి, వెంకటేష్, మైసయ్య, బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల డిమాండ్లను నెరవేర్చాలి

రామన్నపేట: పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, నల్లచట్టాలను పూర్తిగా రద్దు చేసి రైతుల డిమాండ్లను నెరవేర్చాలని రైతసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఢిల్లీ సరిహద్దులో ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసుల కాల్పులను నిరసిస్తూ సోమవారం రామన్నపేటలో రైతుసంఘం ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, నాగటి ఉపేందర్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, బడుగు రమేష్, బోయిని ఆనంద్, గాదె నరేందర్, మీర్‌ఖాజాఅలీ, కందుల హన్మంత్, పిట్టల శ్రీనివాస్, పులి భిక్షం, మునుకుంట్ల లెనిన్, బావండ్లపల్లి సత్యం, అంతటి సత్తయ్య, బండ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

8నుంచి బ్రహ్మోత్సవాలు

వలిగొండ: మార్చి 8 నుంచి 10వ తేదీ వరకు మండలంలోని రెడ్లరేపాకలో శ్రీభవానిశంకర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ఆలయ ఆవరణలో గ్రామపెద్దలు ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రేణుకా ఎల్లమ్మ, మైసమ్మ దేవాలయాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపాక ప్రదీప్‌రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, నోముల మల్లేష్, పాశం సత్తిరెడ్డి, జంగం శంకరయ్య, సిరికొండ జాంగిర్, పంతంగి రాజు, గాడిపల్లి యాదయ్య, శ్రీను, మహేష్ పాల్గొన్నారు.

ఉర్సు పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: మార్చి 6నుంచి 10వరకు రాచకొండలో నిర్వహించే హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గాఉర్సు ఉత్సవాలు పోస్టర్‌ను సోమవారం ఎంపీపీ గుత్తా ఉమాదేవిప్రేంచందర్‌రెడ్డి సంస్థాన్ నారాయణపురంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో దర్గా ముతావలీ ఎండీ సులేమాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, కొన్‌రెడ్డి నర్సింహ, నహీంషరీఫ్, చంద్రారెడ్డి, ముస్తాఫఖాను, యూసఫ్ ఉన్నారు.

బీజేపీ జిల్లా నూతన కమిటీ నియామకం



కార్యవర్గ సభ్యులతో జిల్లా అధ్యక్షుడు భాస్కర్

భువనగిరి: బీజేపీ జిల్లా నూతన కార్యవర్గాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం భువనగిరిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ఊట్కూరి అశోక్‌గౌడ్, యెన్నం శివకుమార్, ఉపాధ్యక్షులుగా రమణగోని శంకర్, బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, జైనపల్లి శ్యాంసుందర్‌రెడ్డి, కార్యదర్శులుగా బత్తుల జంగయ్యగౌడ్, పట్నం శ్రీనివాస్, కొప్పుల యాదిరెడ్డి, కాదూరి అచ్చయ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులుగా బుల్లెట్ మాధురి చంద్ర, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా దుర్గపతి లక్ష్మీనారాయణగౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా ఫకీర్ రాజేందర్‌రెడ్డిలు నియామక పత్రాలను స్వీకరించారు.

ఆలయ కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని శ్రీ మద్దెలమ్మదేవి దేవాలయ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూరేపల్లి రాము, ఉపాధ్యక్షుడిగా చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శిగా కడవేరు రాము, సహాయ కార్యదర్శిగా సీత రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా తడక వెంకటేశ్, ధర్మకర్తలుగా తడక అనిల్, నామాల హరి, వనం చంద్రశేఖర్, గర్దాస్ నరేశ్, మంత్రి రాము, ఏలే కిరణ్‌కుమార్, సీత భాస్కర్, కస్తూరి సుజాత, వేముల శ్రీను, ఆటిపాముల లక్ష్మి, గుజ్జ శ్రీను, వేముల భ్రమరాంభ, గౌరవ సలహాదారులుగా మధు, యతినందం, చంద్రమౌళిని ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ నాయకుడి మృతి

భువనగిరి రూరల్: మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రేగు జంగులు అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. ఈయన మృతి పట్ల ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ బీరుమల్లయ్య సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి: భువనగిరిలో మార్చి 3న జరిగే ఎమ్మార్పీఎస్ పార్లమెంటరీ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ తదితరులు హాజరవుతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేంత వరకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పోరాడలన్నారు. మంద కృష్ణ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాంకుంట్ల బస్వయ్య, నాయకులు పెద్దల శ్రీనివాస్, కంచర్ల గణేశ్, సిర్పంగి మహేశ్, గంగయ్య, బాబురావు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన

జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతిధులుగా, అధికారులుగా, టీచర్లుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన వారికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. - సాక్షి, నెట్‌వర్క్



భూదాన్‌పోచంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు



మోటకొండూర్: చామాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థులు



ఆత్మకూరు(ఎం) మండలం కప్రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..